క్లుప్తంగా

కరాటేలో చాంపియన్స్‌గా తిరువూరు బాలలు



తిరువూరు: తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మంలో సినీ హీరో సుమన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో తిరువూరు బాలబాలికలు ప్రథమ, ద్వితీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. కుమిటే జూనియర్స్ విభాగంలో తిరువూరు హర్షా ఇన్స్టిట్యూట్ విద్యార్థులు చాంపియన్స్‌గా నిలిచినట్లు కోచ్ ఎం.నాగేశ్వరరావు తెలిపారు. విజేతలుగా నిలిచిన బాలబాలికలను తిరువూరు జూనియర్ సివిల్ జడ్జి ఎం.మోతీలాల్ సోమవారం అభినందించారు.

సెయింట్ ఆన్స్ విద్యార్థుల ప్రతిభ




నూజివీడు: పట్టణంలోని సెయింట్‌ఆన్స్ హైస్కూల్ విద్యార్థులు కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ సిస్టర్ లిల్లీ ట్రెసా సోమవారం తెలిపారు. గత నెల 29న మంగళగిరిలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో 11 ఏళ్ల కేటగిరిలో పీ బాల వాసంతి బంగారు పతకం సాధించినట్లు పేర్కొన్నారు. అలాగే ఈనెల 5న గుంటుపల్లిలో నిర్వహించిన నేషనల్ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో 8 ఏళ్ల బాలుర కేటగిరిలో జీవీఎస్ ముకుంద్ ప్రథమస్థానంలో నిలిచినట్లు తెలిపారు. ప్రతిభ చూ పిన వీరిరువురిని ప్రిన్సిపాల్‌తో పాటు కరాటే మాస్టర్ జే విద్యాధర్ అభినందించారు.

సాగు ఖర్చులు తగ్గించుకోవాలి



చాట్రాయి: రబీ మొక్కజొన్న సాగు ఖర్చులు రైతులు తగ్గించుకోవాలని వ్యవసాయాధికారి బి శివశంకర్ తెలిపారు. చాట్రాయి గ్రామంలో రబీ మొక్కజొన్న సాగుని సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ వరి కోతలు కాగానే దున్నకుండా విత్తనాలను విత్తడం వలన దుక్కి ఖర్చులు ఎకరానికి సుమారు రూ.4 వేలు తగ్గుతాయని ఆయన చెప్పారు.

విద్యార్థులకు అట్లాసు పుస్తకాల అందజేత



ఆగిరిపల్లి: ప్రతి విద్యార్థి అట్లాసు పుస్తకాలను కలిగి ఉండటం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఖండాలు, దేశాల గురించి అవగాహన పెంచుకోవచ్చని ఎంఈఓ-1 కె.సర్వేశ్వరరావు అన్నారు. మండలంలోని నూగొండపల్లిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలోని 6, 7, 8 తరగతి విద్యార్థులకు దాతల సహకారంతో అట్లాస్ పుస్తకాలను సోమవారం అందజేశారు. ఎంఈఓ-2 ఆనంద్‌కుమార్, హెచ్ఎం నరసింహారావు, సోషల్ ఉపాధ్యాయుడు వల్లభరాజు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు, అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ



ఆగిరిపల్లి: మండలంలోని తోటపల్లిలో గల హీల్ పారడైజ్ ఆవరణలో 120 రోజుల ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా శిక్షణ ప్రాంగణ అధికారి బి సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఈ ఆరు రోజుల శిక్షణలో కీ రిసోర్స్ పర్సన్స్, జిల్లా రిసోర్స్ పర్సన్స్‌కు శిక్షణ ఇస్తారని తెలిపారు. జిల్లా రిసోర్స్ పర్సన్స్ క్షేత్రస్థాయిలో అంగన్‌వాడీ కార్యకర్తలకు, ప్రభుత్వ పాఠశాలల్లో 1, 2 తరగతులు బోధించే సెకండరీ గ్రేడ్ టీచర్స్‌కు శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. రాష్ట్ర అకడమిక్ మానిటరింగ్ అధికారి విజయభాస్కర్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. డైట్ సీనియర్ లెక్చరర్ లలిత మోహన్, సమగ్ర శిక్ష కమిటీ మొబలైజేషన్ అధికారి రమేష్ పాల్గొన్నారు.

ప్రజా సంకల్పయాత్ర చారిత్రాత్మకం

ఎమ్మెల్యే రక్షణనిధి

తిరువూరు: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన ప్రజా సంకల్పయాత్ర చరిత్రలో నిలిచిపోతుందని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. ప్రజాసంకల్పయాత్ర జరిగి ఆరు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సోమవారం తిరువూరు నియోజకవర్గ కార్యాలయంలో ఎమ్మెల్యే కేక్ కట్ చేసి కార్యకర్తలు, నాయకులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారం చేపట్టడానికి ముందు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వారి సంక్షేమానికి అవసరమైన పథకాలు ప్రవేశపెట్టడానికే ఈ సంకల్పయాత్రను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించారన్నారు. నవరత్నాలతో పాటు పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి దేశంలోనే ఆదర్శ సీఎంగా పేరుగాంచారన్నారు. మళ్లీ రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మరిన్ని వినూత్న పథకాలను ప్రవేశపెట్టి ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటారన్నారు. తిరువూరు, విస్సన్నపేట జెడ్పీటీసీ సభ్యులు యరమల రామచంద్రారెడ్డి, లోకేశ్వరరెడ్డి, తిరువూరు నగర పంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి, కౌన్సిలర్లు వెంకటరెడ్డి, శ్రీనివాసరావు, ప్రకాష్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు సత్యనారాయణ, చెన్నారావు, గఫార్, రవి, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో..

ఇబ్రహీంపట్నం: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గతంలో చేపట్టిన ప్రజా సంకల్పయాత్రకు ఆరేళ్లు పూర్తయ్యాయి. ఈ మేరకు ఇబ్రహీంపట్నంలో వైఎస్సార్ సీపీ నాయకులు సోమవారం వైఎస్సార్ సీపీ కార్యాలయం నుంచి శక్తినగర్ వైఎస్సార్ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి మునగాల శివారెడ్డి, మున్సిపాల్టీ సచివాలయాల కో-ఆర్డినేటర్ లంకే అంకమోహనరావు, బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు నిడుముక్కల శివశంకరర రావు పాల్గొన్నారు.

చాట్రాయిలో..

చాట్రాయి: ప్రజా సంకల్పయాత్ర స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా సంక్షేమం వర్ధిల్లుతుందని ఏపీ కో-ఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి స్పష్టం చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన ప్రజాసంకల్ప యాత్ర ఆరు వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా సోమవారం మండలంలోని చాట్రాయిలో నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మిద్దె బాలకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పుచ్చకాయల సుబ్బారెడ్డి, చల్లగుళ్ల జగన్‌మోహనరావు, నాయకులు బాబ్జీ, ప్రసాదుబాబు, వాసు, అప్పిరెడ్డి, వాసు, స్వరూపరాణి పాల్గొన్నారు.



తిరువూరులో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి, పాల్గొన్న నాయకులు

ముసునూరులో..

ముసునూరు: నాడు ప్రజాసంకల్ప పాదయాత్రలో ప్రజలు కష్టాలను తెలుసుకున్న జగనన్న.. అధికారంలోకి రాగానే ఆ సమస్యలకు పరిష్కారంగా మహత్తర సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారని జెడ్పీటీసీ సభ్యుడు డా.వరికూటి ప్రతాప్, ఎంపీపీ రాజానాయన పేర్కొన్నారు. చింతలవల్లి శివారు గోగులంపాడులో మండల పార్టీ అధ్యక్షుడు మూల్పూరి నాగవల్లేశ్వరరావు ఆధ్వర్యంలో వైస్ ఎంపీపీ పి.గంగాధర్ అధ్యక్షతన ప్రజాసంకల్ప పాదయాత్ర ఆరో వార్షికోత్సవ వేడుకలను సోమ వారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా దివంగత వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పించి, కేక్ కటింగ్ చేశారు. స్టేట్ హిస్టరీ అకాడమీ డైరెక్టర్ పి.స్వరూపరాణి, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పద్మావతి, స్థానిక సర్పంచ్ పిల్లి సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు పి.సుధాకర్, సొసైటీ అధ్యక్షుడు ఎస్.వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు వాణి, ఎస్.సత్యనారాయణ, కోఆప్షన్ ఎంపీటీసీ సభ్యుడు మస్తాన్‌వలి పాల్గొన్నారు.

ఆరునెలల్లోనే హామీలు అమలు చేసిన సీఎం వైఎస్ జగన్

ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

నూజివీడు: ప్రజాసంకల్ప పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నింటినీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే అమలు చేసి చూపించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. వైఎస్ జగన్ పాదయాత్ర ప్రారంభించిన ఆరేళ్లు అయిన సందర్భంగా పట్టణంలోని బాపూనగర్‌లోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే ప్రతాప్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆనాడు ప్రజావ్యతిరేక పాలన సాగిస్తున్న టీడీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేసి ప్రజల కష్టసుఖాలను తెలుసుకున్నారన్నారు. అధికారంలోకి రాగానే నాటి పాదయాత్రలో చూసిన ప్రజల కష్టాలను లేకుండా చేసేందుకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి వారు సుఖ సంతోషాలతో జీవించేలా బాటలు వేశారన్నారు. 2024 జనవరి నుంచి పింఛన్‌దారులందరికీ పింఛన్ మొత్తం రూ.3 వేలు అవుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు పగడాల సత్యనారాయణ, కొమ్ము వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు శీలం రాము, వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనారిటీ విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షుడు పిళ్లా చరణ్, నాయకులు వినయ్, రంజిత్‌రెడ్డి, బాబీ, కోఆప్షన్ సభ్యులు లాం ప్రసాదరావు, మేకల అనిల్, వెంకట్రావు, కౌన్సిలర్ రాంబాబు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



చాట్రాయి సెంటర్లో కేక్ కట్‌చేస్తున్న దేశిరెడ్డి



ముసునూరులోని చింతలవల్లిలో కేక్ కటింగ్ కార్యక్రమం

టీడీపీని బంగాళాఖాతంలో కలపడం ఖాయం

ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు



ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

నూజివీడు: రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు టీడీపీని బంగాళాఖాతంలో కలపడం ఖాయమని నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర ప్రారంభించి ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్ మాట్లాడుతూ ప్రజల గుండెల్లో గూడు కట్టుకొని ఉన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేరు వింటేనే ప్రతిపక్షాల్లో వణుకు పుడుతుందన్నారు. కరోనా సమయంలో కనబడకుండా పోయి హైదరాబాద్‌లో పడుకొని ఇప్పుడు వచ్చి టీడీపీ నాయకులు ఎన్ని వేషాలు వేసినా ప్రజలు నమ్మడం లేదన్నారు. గతంలో పాలించినప్పుడు ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోకుండా రాష్ట్రాన్ని దోచుకున్న చంద్రబాబు ఎన్నికల దగ్గరకు వచ్చే సరికి నమ్మశక్యం కాని హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నాడన్నారు. ఎన్టీఆర్ టీడీపీని స్థాపించి కాంగ్రెస్‌ను మట్టికరిపిస్తే, అదే కాంగ్రెస్‌తో జత కట్టిన చరిత్రహీనుడు చంద్రబాబు అని ధ్వజమెత్తారు. తెలంగాణలో టీడీపీకి పట్టిన గతే, రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో కూడా పడుతుందన్నారు. టీడీపీకి ఏపీలో ఇవే ఆఖరి ఎన్నికలని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వెంట వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు శీలం రాము, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు పగడాల సత్యనారాయణ, కొమ్ము వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ఎమ్మెల్యే ప్రతాప్ కృషి

నూజివీడు: నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు కృషి చేస్తున్నారని మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ అన్నారు. పట్టణంలోని జెడ్పీ బాలికల హైస్కూల్ ప్లస్‌లో 560 మంది విద్యార్థినులకు ఉచిత బస్సు పాసులను సోమవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మేకా ప్రతాప్ తన సొంత డబ్బులు వెచ్చించి నియోజకవర్గ వ్యాప్తంగా 2,500 మందికి పైగా విద్యార్థులకు బస్‌పాస్‌లు అందజేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు శీలం రాము, ఆర్టీసీ డిపో మేనేజర్ సీహెచ్ సూర్యపవన్ కుమార్, పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం వీణారాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము వెంకటేశ్వరరావు, క్రిస్టియన్ మైనారిటీ విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షుడు పిళ్లా చరణ్, పీజీటీ సుదర్శనం, డొక్కు శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు మేకల అనిల్ పాల్గొన్నారు.



బస్సు పాసులు అందజేస్తున్న పగడాల సత్యనారాయణ, డీఎం పవన్‌కుమార్

ఆర్టీసీ కార్గో సేవలపై విస్తృత ప్రచారం

ఇబ్రహీంపట్నం: ఆర్టీసీలో ప్రజలకు అందుబాటులో ఉన్న కార్గో పార్సిల్ సర్వీస్ సేవలపై ఉద్యోగులు విస్తృత ప్రచారం చేయాలని డిపో మేనేజర్ సుబ్రహ్మణ్యం సూచించారు. ఆర్టీసీ డీపోలో కార్గో డెలివరీ మాసోత్సవాలపై ఉద్యోగులకు సోమవారం అవగాహన కల్పించి కరపత్రాలు ఆవిష్కరించారు. నాణ్యమైన అతితక్కువ ధరలో అందుబాటులో ఉన్న కార్గో సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అందుకు ఉద్యోగుల సహకారం అవసరమన్నారు. స్థానిక రింగ్ సెంటర్‌లో ప్రజలకు ఆర్టీసీ డోర్‌డెలివరీపై కరపత్రాలు పంపిణీ చేశారు.



కార్గో సేవలపై కరపత్రాలు ఆవిష్కరించిన డీఎం సుబ్రహ్మణ్యం, ఉద్యోగులు

ఆర్టీసీ పార్సిల్ సర్వీసును ఆదరించాలి

నూజివీడు: ఆర్టీసీ ఆధ్వర్యంలో డోర్ డెలివరీ పార్సిల్ సర్వీసు, కొరియర్ సర్వీసులను అందుబాటులోకి తెచ్చినందున వాటిని ప్రజలు ఆదరించాలని ఆర్టీసీ ఏలూరు ఏటీఎం కమర్షియల్ జీ లక్ష్మీప్రసన్న వెంకటసుబ్బారావు అన్నారు. ఆర్టీసీ డోర్ డెలివరీ పార్సిల్ సర్వీసు మాసోత్సవాలలో భాగంగా పట్టణంలో సోమవారం ఆర్టీసీ అధికారులు, సిబ్బంది కలిసి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డోర్ డెలివరీని 50 కిలోల వరకు పార్శిళ్లను 10 కిలోమీటర్ల దూరం వరకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో 84 కౌంటర్లు ఉన్నాయని, త్వరలోనే బెంగళూరు, చెన్నై, హైదరాబాద్‌లో కూడా డోర్‌డెలివరీ చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ చేకూరి సూర్యపవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్పందన అర్జీల పరిష్కారంలో అలసత్వం వద్దు

సబ్‌కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్

నూజివీడు: స్పందన కార్యక్రమంలో ప్రజల వద్ద నుంచి వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు గడువులోగా పరిష్కరించాలని సబ్‌కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ఆదేశించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం సబ్ కలెక్టర్ స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు పరిష్కారమవుతాయనే నమ్మకంతో స్పందన కార్యక్రమానికి వచ్చి అర్జీలను ఇస్తున్నారని, వారి నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా అధికారులు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ భాస్కరరెడ్డి, సీడీపీఓ ఎస్వై నూరాణి, హెచ్ఓ రాజులపాటి హేమ పాల్గొన్నారు.



అర్జీదారుడితో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ ఆదర్శ్‌రాజేంద్రన్

నేడు నూతన భవనాల ప్రారంభోత్సవం

ఇబ్రహీంపట్నం: మండలంలోని కొటికలపూడి, జూపూడి గ్రామాల్లో నిర్మించిన నూతన భవనాలను ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ మంగళవారం ప్రారంభిస్తారని ఆయన కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. కొటికలపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనం, జూపూడిలో నూతన సచివాలయ అదనపు భవనం, వెల్‌నెస్ సెంటర్‌ను జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారికరాము, కేడీసీసీ బ్యాంక్ జిల్లా చైర్మన్ తాతినేని పద్మావతి పాల్గొంటారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాల అమలు

ఎమ్మెల్యే రక్షణనిధి

విస్సన్నపేట: అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. స్థానిక మండల పరిషత్ ఆవరణలో వైఎస్సార్ క్రాంతిపథం కార్యాలయంలో ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సాధారణ సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాలు పడక పంట నష్టపోయిన రైతుల వివరాలను నమోదు చేయాలని వ్యవసాయాధికారి రాజ్యలక్ష్మికి ఎమ్మెల్యే సూచించారు. వర్షపాతం నమోదు ప్రకారం కరువు మండలాలుగా నమోదు కాకపోయినప్పటికీ వర్షం కురవకపోవడం, వాతావరణ ప్రభావంతో పంట నష్టపోయిన ప్రతి రైతు భూమి నమోదు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. గ్రామాల్లో తాగునీటి ఇబ్బంది లేకుండా పైపులైన్ పనులు పూర్తి చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయిరాఘవికి సూచించారు. సచివాలయం భవనాలు, ఆర్‌బీకే సెంటర్లు, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని పీఆర్ ఏఈ దేవసహాయానికి సూచించారు. గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన నిధులతో అన్ని గ్రామాల్లో అవసరమైన చోట సీసీ రోడ్లు నిర్మాణం పూర్తి చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రెవెన్యూ పరిధిలో తెల్లదేవరపల్లి, కోటిపల్లి గ్రామాల్లో చుక్కల భూములను సరిచేయాలని, తహసీల్దార్ చంద్రశేఖర్‌కు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్ వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు లోకేశ్వరరెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రక్షణనిధి

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీజేపీ

గణపవరం(మైలవరం): ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పీవీ ఆంజనేయులు తెలిపారు. ప్రజా రక్షణ భేరీ విజయవంతం కావాలని కోరుతూ మైలవరం మండలంలోని పుల్లూరు, చంద్రగూడెం, మైలవరం, గణపవరం, కొత్తగూడెం, మంగాపురం, మొరుసుమల్లి, అనంతవరం గ్రామాల్లో సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రజారక్షణ భేరీ కరపత్రాలు పంపిణీ చేశారు. మార్గమధ్యంలో దాసుళ్లపాలెం వద్ద బెండతోటను పరిశీలించారు. టీడీపీ, జనసేన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వంత పాడుతున్నాయన్నారు.

14న మండల పరిషత్ సమావేశం

ఆగిరిపల్లి: ఆగిరిపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ గోళ్ల అనూష అధ్యక్షతన ఈనెల 14న నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ పీ శంకరరావు సోమవారం తెలిపారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించనున్న సమావేశానికి జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని ఎంపీడీవో విజ్ఞప్తి చేశారు.

నేడు రైతు భరోసా నగదు జమ

ఏ.కొండూరు: మండలంలోని అన్ని గ్రామాల్లో అర్హులైన రైతులు, కౌలు రైతుల కుటుంబాలకు మంగళవారం వైఎస్సార్ రైతు భరోసా నగదు జమవుతుందని వ్యవసాయశాఖ అధికారి టిప్పు సుల్తాన్ సోమవారం తెలిపారు. మండలంలో అర్హులైన రైతులందరికీ సుమారు రూ.3.97 కోట్లు జమవుతుందని పేర్కొన్నారు.

రుణసౌకర్యాలపై కళాజాత

విస్సన్నపేట: జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఆధ్వర్యంలో నాబార్డు సహకారంతో గ్రామాల్లో, పట్టణాల్లో సహకార కేంద్ర బ్యాంక్ అందిస్తున్న రుణసౌకర్యాలు గురించి స్థానిక బ్యాంక్ వద్ద కీర్తన కల్చరల్ సొసైటీ కళాకారులు కళాజాత కార్యక్రమం సోమవారం నిర్వహించారు. బ్యాంకులో పొదుపు ఖాతా కలిగి ఉండటం వలన కలిగే లాభాలు, ప్రధానమంత్రి జీవనజ్యోతిబీమా, కిసాన్ క్రెడిట్ కార్డులు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి చూపాలి

చాట్రాయి: ప్రకృతి వ్యవసాయంపై రైతులు ఆసక్తి చూపాలని ఏపీ కో-ఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రకృతి వ్యవసాయ పంటల ప్రదర్శన ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేంద్రియ ఎరువులతో పండించిన పంటలను తినడం వలన మనిషి ఆరోగ్యకరంగా ఉంటాడని చెప్పారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ పంటలను సిబ్బంది విక్రయించారు. కార్యక్రమంలో తహసీల్దార్ విశ్వనాధరావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రకృతి వ్యవసాయ పంటల ప్రదర్శన

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

రెడ్డిగూడెం: జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆధ్వర్యంలో, నాబార్డు వారి సౌజన్యంతో జరుగుతున్న డిజిటల్ ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం గ్రామీణ, పట్టణ ప్రజలకు అవగాహన కార్యక్రమం రెడ్డిగూడెం ప్రధాన సెంటర్లో సోమవారం నిర్వహించారు. సహకార కేంద్ర బ్యాంక్ అందిస్తున్న వివిధ రకాల రుణ సౌకర్యాలు, ప్రతి ఒక్కరు కూడా పొదుపు ఖాతా కలిగి ఉండటం వల్ల అనేక లాభాలు పొందవచ్చని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి జీవన్‌జ్యోతి బీమా ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన అటల్ పెన్షన్ యోజన కిసాన్ క్రెడిట్ కార్డు, నగదు రహిత లావాదేవీలు, ఏటీఎం, రూపే, డెబిట్‌కార్డు వాడకం వల్ల కలిగే లాభాలు తదితర అంశాలపై కళాజాత బృందం ద్వారా ప్రచారం నిర్వహించారు.

ఎన్నికల సంఘం ఆదేశాలు పాటించాలి

విజయవాడరూరల్: రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలను బూత్‌స్థాయి అధికారులు కచ్చితంగా పాటించాలని మైలవరం నియోజకవర్గం ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి జి.వెంకటేశ్వర్లు అన్నారు. విజయవాడ రూరల్ మండల తహసీల్దారు కార్యాలయంలో సోమవారం మైలవరం నియోజకవర్గంలోని రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్‌స్థాయి అధికారుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చనిపోయినట్టుగా తొలగింపు చేసిన ఓటర్లకు సంబంధించి మరణించినట్టు ధ్రువీకరణ పత్రాలను జత చేయాలన్నారు. లేనిచో పంచనామా నిర్వహించి నిర్ధారణ చేయాలన్నారు. ఈ విషయంలో ఆయా మండలాల్లోని ఏఈఆర్ఓలు బాధ్యతలు నిర్వహించాలన్నారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ నుంచి విజయవాడ రూరల్ మండల పరిషత్ ఉప ఎంపీపీ వేమూరి సురేష్, టీడీపీ తరఫున రామారావు, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ శ్రీనివాసరావు, విజయవాడ రూరల్ మండల, ఇబ్రహీంపట్నం, జి.కొండూరు, మైలవరం, రెడ్డిగూడెం మండలా తహసీల్దార్లు పాల్గొన్నారు.

డ్వాక్రా సంఘాలకు న్యాయం చేయాలి

నూజివీడు ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): యూనియన్ బ్యాంక్ అగిరిపల్లి మండలంలో మోసపోయిన డ్వాక్రా సంఘాలకు న్యాయం చేయాలని నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకటప్రతాప్ అప్పారావు కోరారు. ఇటీవల యూనియన్ బ్యాంక్ అగిరిపల్లి శాఖ పరిధిలోని నర్సింగపాలెం, సబ్బుర్రు గ్రామాల్లోని డ్వాక్రా సంఘాల నుంచి రుణాల వసూళ్లకు బ్యాంక్ నియమించిన ప్రతినిధి సుమారు రూ.1.08 కోట్లు తీసుకుని పరారైనట్లు ఆయా సంఘాల మహిళలు తెలిపారు. ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు సోమవారం వారిని తీసుకుని విజయవాడ పాతబస్తీలోని యూనియన్ బ్యాంక్ రీజినల్ కార్యాలయం వద్దకు చేరుకుని బ్యాంక్ ఉన్నతాధికారులతో మాట్లాడారు. మధ్యాహ్నం నుంచి రాత్రి వరకూ అక్కడే ఉండి అధికారులతో చర్చించారు. అనంతరం ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ రెండు గ్రామాలకు చెందిన డ్వాక్రా మహిళల నుంచి అక్కడి బ్యాంక్ నియమించిన కలెక్షన్ చేసే ప్రతినిధి మహిళలను మోసం చేశారన్నారు. బ్యాంక్ నుంచి ఆ విషయం తెలుసుకున్న మహిళలు తనను సంప్రదిస్తే బ్యాంక్ అధికారులతో మాట్లాడానన్నారు. దానిపై జూలైలో అధికారులు ఆగస్టులో దీనిని పరిష్కరిస్తామని చెప్పామన్నారు. అయితే అప్పటి నుంచి పూర్తిస్థాయిలో పరిష్కారం జరగకపోవటంతో సోమవారం బ్యాంక్ రీజినల్ కార్యాలయానికి రావాల్సి వచ్చిందన్నారు. నేడు బ్యాంక్ అధికారులు మరో రెండు రోజుల్లో సంబంధిత డ్వాక్రా సంఘాల ఖాతాల్లో నగదు జమ చేస్తామని హామీ ఇచ్చారని వివరించారు. అది నెరవేరకపోతే మళ్లీ బ్యాంక్ రీజినల్ కార్యాలయానికి వచ్చి మహిళలందరితో కలిసి ఆందోళన చేస్తామన్నారు.



బ్యాంక్ వద్ద ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు

సమస్యలు పరిష్కరించాలని వినతి



జేసీ సంపత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేసిన ఎంపీపీ జోత్స్న

ఇబ్రహీంపట్నం: మండలంలో సమస్యలు పరిష్కరించాలని ఎంపీపీ పాలడుగు జోత్స్న జా యింట్ కలెక్టర్ సంపత్ కుమార్‌ను కోరారు. వి జయవాడ 'స్పందన'లో సోమవారం వినతిపత్రం అందించారు. ఈలప్రో లు గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీ లేఅవుట్‌ను అభివృద్ధి చేయాలన్నారు. ప్లాట్లు మెరక చేయకపోవడంతో గుంటుపల్లి, జూపూడి, తుమ్మలపాలెం గ్రామాలకు చెందిన లబ్ధిదారుల ఇళ్ల ని ర్మాణం ఆలస్యం అవుతుందన్నారు. 65వనంబర్ జాతీయ రహదారిపై విజయవాడ నుంచి ఇబ్రహీంపట్నం వరకు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ వెలుగులు ఇవ్వడం లేదన్నారు. లైట్లు వెలిగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వైఎ స్సార్ సీపీ నాయకులు పాలడుగు దుర్గాప్రసాద్, బొమ్ము లక్ష్మణ్ పాల్గొన్నారు.

చీమలపాడులో పారిశుద్ధ్య పనులు

ఏ.కొండూరు: మండలంలోని చీమలపాడులో సర్పంచ్ మోర్ల లక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. గ్రామంలో రహదారికి ఇరువైపులా మురుగునీరు నిల్వ లేకుండా పూడిక తీత పనులు చేయించారు. తాగునీటిని క్లోరినేషన్ చేయించి సరఫరా చేయిస్తున్నారు. వ్యాధులు ప్రబలకుండా రహదారికిరువైపులా బ్లీచింగ్ పౌడర్ చల్లించి, తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.